www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 146 | శుక్రవారం | 08.11.2024

# జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నా..

బీఆర్ఎస్‌పై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నాయ్

## నన్ను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతానంటే నేను రెడీ

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**ప్రజానావ, ఖైరతాబాద్ :**

జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని.. నన్ను జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతానంటే అందుకు రెడీ అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రెండు, మూడు నెలలు జైల్లో ఉంటే ఏమవుతుంది?. మంచిగా యోగా చేసుకుని బయటకు వస్తా. తర్వాత పాదయాత్రకు సిద్ధమవుతా'' అంటూ వ్యాఖ్యానించారు.

**బీఆర్ఎస్‌పై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు**

''టార్గెట్ కేటీఆర్‌పై కాదు.. ప్రజా సమస్యలపై పెట్టాలి. ఏసీబీ నుంచి నాకు ఎలాంటి నోటీసులు రాలేదు. నాకు న్యూస్ పేపర్ల నోటీసులే వస్తున్నాయి. రేవంత్ ఉడుత ఊపులకు భయపడేది లేదు. విచారణకు గవర్నర్ అనుమతినిస్తే.. ఆయన విచక్షణకు వదిలేస్తా. రాజ్ భవన్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ ములాఖత్ బయటపడింది. బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయి.'' అని కేటీఆర్ ఆరోపించారు.

**ఫార్ములా ఈ-రేస్‌పై స్పందిస్తూ..**

ఫార్ములా ఈ రేస్‌ను త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. గ్రీన్ కో అనే కంపెనీ తప్పుకుంది. స్పాన్సర్‌ను పట్టుకుందామని మున్సిపల్ సెక్రటరీకి నేను చెప్పాను. 2024లో జరిగే ఫార్ములా ఈ రేస్‌కు హైదరాబాద్ పేరును చేర్చలేదు. హెచ్ఎండీఏ నుంచి నవంబర్ 14 2024న జీవో ఇచ్చాము. రాష్ట్ర ప్రభుత్వం నుండి 55 కోట్లు కట్టాము. కమిషనర్ అరవింద్ కుమార్ ఫైల్ పంపితే పురపాలక శాఖ మంత్రిగా నేను సంతకం పెట్టాను. ఒక డిపార్ట్‌మెంట్

మిగతా 2లో..





## వాస్తు పిచ్చితో సచివాలయంలో మార్పులు చేస్తున్నారు

- గ్రీన్ టెక్నాలజీతో, ఫైర్ సేఫ్టీ నిబంధనలతో సచివాలయాన్ని నిర్మించాం
- ఆధునిక టెక్నాలజీతో తాము సచివాలయం నిర్మిస్తే వాస్తు పిచ్చి అని విమర్శించారని మండిపాటు
- రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పూటకో మార్పు చేస్తున్నాడు
- మాజీ మంత్రి హరీశ్ రావు

02

## నాటుబాంబు కాదు... ఆటంబాంబే పేలుతుంది




- తప్పు చేయని వారు భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు
- రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02

## బై వన్.. గేట్ వన్ రాజకీయాలు బీజేపీ పాలనలో ఉండవు

- దేశ సంపద ముస్లింలకు మాత్రమే పంచి పెట్టాలనే మూల సిద్ధాంతం కాంగ్రెస్ ది
- దేశ సంపదకు ప్రతి పౌరుడు అర్హుడు అనే విధానాలు బీజేపీది
- ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా బీజేపీ రాజకీయాలు చేయదు
- 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో కొనసాగుతుంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



02

## మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర

- బేగంపేట్ నుంచి హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు
- 10 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం..
- 1:30కి రోడ్డు మార్గంలో సంగెం
- సంగెం నుంచి మూసీ నది పునరుజ్జీవన సంకల్పం, మూసీ పాదయాత్ర ప్రారంభం

02



02

## అగ్రిగోల్డ్ ఫాంఎస్టేట్స్ సహా 11 కంపెనీలపై ఛార్జిషీట్

- ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం
- అగ్రిగోల్డ్ అంశంలో తెలంగాణ, ఏపీ సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

అగ్రిగోల్డ్ కేసులో ఈడీ అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ సహా 11 అనుబంధ కంపెనీలపై ఈ అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అగ్రిగోల్డ్‌కు సంబంధించి ఈడీ... మనీలాండరింగ్ చట్టం కింద గతంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ అంశంలో

మిగతా 2లో..




## ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ వాయిదా

**ప్రజానావ, హైదరాబాద్ :**

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. గురువారం మరోసారి ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేపట్టింది. తొలుత కడియం శ్రీహరి తరపున న్యాయవాది మయూర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపున న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అసలు ఈ అప్పీల్‌లు దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని సీజే ధర్మాసనం తెలిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని సింగిల్ జడ్జి ఆదేశించారు. ఆ తర్వాత స్పీకర్

మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళన జరగాలి... హైదరాబాద్‌కు నీరు ఇవ్వాలి

- మూసీ నదికి రిటైనింగ్ వాల్ కట్టాలి
- ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదు
- కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



02

## బెంగళూరుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్..

చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం



02

## మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ షాక్

- మెడికల్ సీట్ల అక్రమాలపై నోటీసులు
- పీజీ మెడికల్ సీట్లను అక్రమంగా విక్రయించారనే అభియోగాలు
- విచారణకు హాజరు కావాలని మల్లారెడ్డి కాలేజీకి నోటీసులు
- హాజరైన కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్



02

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



## మూసీ ప్రక్షాళన జరగాలి...

## హైదరాబాద్‌కు నీరు ఇవ్వాలి

- మూసీ నదికి రిటైనింగ్ వాల్ కట్టాలి
- ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదు
- కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్ :** మూసీ ప్రక్షాళనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనని, హైదరాబాద్‌కు నీరు ఇవ్వాల్సిందేన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. మూసీ నదికి కృష్ణా, గోదావరి నది నీటిని తీసుకువచ్చినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నదికి రిటైనింగ్ వాల్ కట్టాలని, నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. కానీ మూసీ పరీవాహక ప్రాంతంలో ఒక్క ఇంటిని కూల్చినా తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇళ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే ఎలా? అని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండేందుకు తాము సిద్ధమన్నారు. అక్కడే బస చేస్తాం... అక్కడే ఓరోజు నిద్ర చేస్తాం... అక్కడే తింటామని కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో రేవంత్ రెడ్డి పర్యటించడాన్ని ఆయన స్వాగతించారు. కులగణనకు కూడా తాము వ్యతిరేకం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తన డీఎన్ఏ ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసని... ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. గెలుపు కోణంలోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బీజేపీ బృందాలు పర్యటిస్తాయన్నారు. బీజేపీ లేకుండా తెలంగాణలో రాజకీయాలు లేవని వ్యాఖ్యానించారు. ఫ్లైఓవర్లు, ఇతర అంశాలపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానన్నారు.

# జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నా..

మొదటి పేజీ తరువాయి

నుంచి మరో శాఖకు నగదు బదిలీ జరుగుతుంది హెచ్ఎండీఏకు స్వతంత్ర ప్రతిపత్తి ఉంటుంది. హెచ్ఎండీఏకి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదు. ఫార్ములా 4 రేస్ మేము నిర్వహించాము. రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప నిర్మాణం తెలియదు. నాపైన కోపంతో రేవంత్ రెడ్డి రాగానే ఫార్ములా ఈరేస్ రద్దు చేశారు. హైదరాబాద్‌లో ఈ ఫ్రీ రేస్ క్యాన్సిల్ అయితే అంతర్జాతీయ సంస్థలు విమర్శలు చేశాయి. నాపై కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. రేస్ హైదరాబాద్ నగరంలో ఉండాలని రూ.55 కోట్లు పంపాము. అందులో నాకు ఏమైనా వచ్చాయా? నేను హెచ్ఎండీఏ వైస్ ఛైర్మన్‌గా నిర్ణయం తీసుకున్నా. 2036లో ఒలింపిక్స్ నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో పెడతామని అన్నారు.

ఒలింపిక్స్‌కు దాదాపు 3 లక్షల కోట్లు ఖర్చు అవుతాయి. రేవంత్ రెడ్డికి దమ్ముంటే మెగా కంపెనీపై ఏసీబీ కేసు పెట్టు. రేవంత్ రెడ్డి సంచులతో దొరికి 8 ఏళ్లు అయింది. మరి ఆ కేసు ఏమైందో?. ఫార్ములా ఈ రేస్ క్యాన్సిల్



చేసినందుకు రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలి. విశ్వ నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తున్నది రేవంత్ రెడ్డి. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచినందుకు కేసు పెడతావా రేవంత్ రెడ్డి. డైవర్షన్ పాలిటిక్స్‌తో రేవంత్ రెడ్డి తప్పించుకోలేరు. నీ ఇష్టం వచ్చిన కేసు పెట్టుకో.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చే వరకు వదిలిపెట్టం'' అంటూ కేటీఆర్ హెచ్చరించారు.

# మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర

- బేగంపేట్ నుంచి హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు
- 10 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం..
- 1:30కి రోడ్డు మార్గంలో సంగెం
- సంగెం నుంచి మూసీ నది పునరుజ్జీవన సంకల్పం, మూసీ పాదయాత్ర ప్రారంభం

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

మూసీ ప్రక్షాళన అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించనున్నారు. సాక్షాత్తు సీఎం తమ ప్రాంతానికి వస్తుండటంతో మూసీ ప్రక్షాళన దిశగా అడుగులు పడుతాయని ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మూసీ నదిని శుద్ధి చేసి తమ ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలో మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర పేరుతో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో పాల్గొననున్నారు.

**సీఎంకు సంబంధించిన యాత్ర షెడ్యూల్...**

శుక్రవారం ఉదయం 9 గంటలకు బేగంపేట్ నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు బయలుదేరుతారు. 10 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం, పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం 11.30కు యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ, ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై ముఖ్యమంత్రి సమీక్ష చేపట్టనున్నారు. 1.30కి రోడ్డు మార్గంలో సంగెం వెళ్లి.. అక్కడి నుంచి మూసీ నది పునరుజ్జీవన సంకల్ప యాత్ర చేపట్టనున్నారు. మూసీ నది కుడి ఒడ్డున భీమలింగం వరకు దాదాపు 2.5 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అక్కడి నుంచి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి సంగెం - నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. అక్కడే యాత్రను ఉద్దేశించి మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి ముఖ్యమంత్రి




మాట్లాడనున్నారు. అనంతరం హైదరాబాద్‌కి తిరుగు ప్రయాణం కానున్నారు.

# వాస్తు పిచ్చితో సచివాలయంలో మార్పులు చేస్తున్నారు

- గ్రీన్ టెక్నాలజీతో, ఫైర్ సేఫ్టీ నిబంధనలతో సచివాలయాన్ని నిర్మించాం
- ఆధునిక టెక్నాలజీతో తాము సచివాలయం నిర్మిస్తే వాస్తు పిచ్చి అని విమర్శించారని మండిపాటు
- రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పూటకో మార్పు చేస్తున్నాడు
- మాజీ మంత్రి హరీశ్ రావు

**ప్రజానావ, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తు పిచ్చితో సచివాలయంలో మార్పులు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు 'సచివాలయంలో వాస్తు మార్పులు' అంటూ వచ్చిన పత్రికా కథనాన్ని ట్వీట్‌కు జోడించారు. గ్రీన్ టెక్నాలజీతో, ఫైర్ సేఫ్టీ నిబంధనలతో బీఆర్ఎస్ హయాంలో సచివాలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. దేశానికి తలమానికమైన కొత్త సచివాలయాన్ని తాము నిర్మిస్తే... వాస్తు పిచ్చి అంటూ ఆరోజు రేవంత్ రెడ్డి విమర్శలు చేశారని మండిపడ్డారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయానికి పూటకో మార్పు చేస్తున్నాడని విమర్శించారు. వాస్తు దోషం పేరుతో ఒక్క గేటును మార్చడానికి రూ.4 కోట్లు ఖర్చు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్క్ 'మార్పు' అని ఎద్దేవా చేశారు.



# బై వన్.. గేట్ వన్ రాజకీయాలు బీజేపీ పాలనలో ఉండవు


- దేశ సంపద ముస్లింలకు మాత్రమే పంచి పెట్టాలనే మూల సిద్ధాంతం కాంగ్రెస్ ది
- దేశ సంపదకు ప్రతి పౌరుడు అర్హుడు అనే విధానాలు బీజేపీది
- ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా బీజేపీ రాజకీయాలు చేయదు
- 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో కొనసాగుతుంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

**ప్రజానావ, హైదరాబాద్ :**

కాంగ్రెస్ పై బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బై వన్, గేట్ వన్ రాజకీయాలు బీజేపీ పాలనలో ఉండవని అన్నారు. దేశ సంపద ముస్లింలకు మాత్రమే పంచి పెట్టాలనే మూల సిద్ధాంతం కాంగ్రెస్‌ది అని ఆరోపించారు. దేశ సంపదకు ప్రతి పౌరుడు అర్హుడు అనే విధానాలు బీజేపీది.. ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా బీజేపీ రాజకీయాలు చేయదని తెలిపారు. దేశ భక్తి, అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తుంది.. 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో కొనసాగుతుందని లక్ష్మణ్ అన్నారు. దేశం బీజేపీ పాలన వైపుకు చూస్తోంది.. బీజేపీపై ప్రగాఢమైన విశ్వాసంతో దేశ ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం అడ్డదారులు తొక్కే పార్టీ బీజేపీ కాదు.. విలువలతో కూడుకున్న రాజకీయాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. జనవరి చివరి లోపల రాష్ట జాతీయ అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ పూర్తి అవుతుందని లక్ష్మణ్ తెలిపారు.

**కాంగ్రెస్ ఎంత విషపూరితమైన ప్రచారం చేసినా..**

దేశ ప్రజలు మోడీని మూడోసారి గెలుపించుకున్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రజా సంక్షేమ ప్రతిఫలాలు నేడు ఎక్కడ అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు అందుతున్నాయి.. నాటి కాంగ్రెస్ పాలనకు నేటి బీజేపీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు, వన్ నేషన్, వన్ ఎలెక్షన్ సాహసోపేతమైన నిర్ణయాలు అని తెలిపారు. దేశ అభివృద్ధిలో మోడీ విప్లవాత్మక నిర్ణయాలు



తీసుకుంటున్నారు.. ప్రభుత్వ ఫలాలు కింది స్థాయి ప్రజలకు అందించాలనే తపనతో మోడీ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీకి సంస్థాగత నిర్మాణం ముఖ్యమైనది.. సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉన్నందుకే గుజరాత్ లో గత 20 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నామన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అలాంటి పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణం ప్రతి రాష్ట్రంలో నిర్మాణం జరుగుతుంది.. జరగాలని లక్ష్మణ్ చెప్పారు.

మహారాష్ట్ర, జార్ఖండ్ లో కచ్చితంగా బీజేపే అధికారంలోకి వస్తుందని లక్ష్మణ్ తెలిపారు. మరోవైపు.. రాహుల్ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా మాట్లాడారని ఆరోపించారు. కులగణన దేశానికి మోడల్ కాదు.. చీటింగ్ అని తెలిపారు. కాంగ్రెస్ బూటకపు మాటలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. సీతారామ్ కేసరి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ కు అధ్యక్షులు కావాలంటే నెహ్రూ అనే తోక కావాలి.. అదే బీజేపీలో సామాన్య పౌరుడు అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని లక్ష్మణ్ అన్నారు. రాజకీయ అవకాశాలు సమానత్వంగా ఇచ్చే ఏకైక పార్టీ దేశంలో బీజేపీనేనని పేర్కొన్నారు. బీజేపీకి పదవులు ముఖ్యం కాదని.. బాధ్యతలు ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల పట్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.. 2040 వరకు వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తెలంగాణలో భవిష్యత్ బీజేపీదేననే లక్ష్యంతో ప్రతి కార్యకర్త ముందుకు వెళ్ళాలని లక్ష్మణ్ సూచించారు.

# నాటుబాంబు కాదు... ఆటంబాంబే పేలుతుంది

- తప్పు చేయని వారు భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు
- రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజానావా, హైదరాబాద్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఆటంబాంబు పేలుతుందన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తప్పు చేసిన వారికి త్వరలో కేవలం నాటు బాంబో... లక్ష్మీ బాంబో కాదు... ఏకంగా ఆటంబాంబు పేలుతుందన్నారు. కొంతమంది జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారని విమర్శించారు. అలా తప్పు చేసిన వారు ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదన్నారు. రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్క



డకు వెళ్లాయో తేలుస్తామని హెచ్చరించారు. అయితే తప్పు చేయని వారు భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై రూ.7 లక్షల కోట్ల అప్పును పెట్టి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా తమ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ షాక్...

- మెడికల్ సీట్ల అక్రమాలపై నోటీసులు
- పీజీ మెడికల్ సీట్లను అక్రమంగా విక్రయించారనే అభియోగాలు
- విచారణకు హాజరు కావాలని మల్లారెడ్డి కాలేజీకి నోటీసులు
- హాజరైన కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

**ప్రజానావా, తెలంగాణ బ్యూరో :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ షాకిచ్చింది. పీజీ మెడికల్ సీట్లను అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై గురువారం ఈ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. దీంతో, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి అధికారుల ఎదుట హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మల్లారెడ్డి ఇంట్లో సోదాలు జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను విక్రయించారంటూ గతంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఫిర్యాదులు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందులో భాగంగా గత ఏడాది జూన్‌లో మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీలు, కార్యాలయాలలో



ఈడీ సోదాలు నిర్వహించింది. ఇతర మెడికల్ కాలేజీల్లోనూ ఈడీ సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక దస్త్రాలను, పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లను ఈడీ స్వాధీనం చేసుకుంది. తెలంగాణలోని 10 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు ఈడీ గుర్తించింది. ఈ నేపథ్యంలో దీనిపై వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది.

# అగ్రిగోల్డ్ ఫాంఎస్టేట్స్ సహా 11 కంపెనీలపై ఛార్జీషీట్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, అండమాన్‌లో కేసులు నమోదయ్యాయి. 32 లక్షల ఖాతాదారుల నుంచి రూ.6,380 కోట్లను వసూలు చేసినట్లు దర్యాప్తులో ఈడీ గుర్తించింది. దీంతో అగ్రిగోల్డ్‌కు చెందిన రూ.4,141 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ కేసులో ఈడీ ఇప్పటికే 14 మందిని అరెస్ట్ చేసింది. 130 షెల్ కంపెనీల ద్వారా నిధులు బదలాయించినట్లు గుర్తించింది. అగ్రిగోల్డ్ డబ్బులను ఎండీ వెంకటరామారావు ఇతర ఖాతాలకు మళ్లించాడని, మళ్లించిన నిధులతో పవర్, రియల్ ఎస్టేట్, ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్మా రంగాల్లో




పెట్టుబడులు పెట్టాడని వెల్లడైంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

సూచన మేరకు షెడ్యూల్‌ను రిజిస్ట్రీ ముందు ఉంచాలని అన్నారు. స్పీకర్ ముందు ఉంచనని చెప్పే అధికారం కార్యదర్శికి లేదని కోర్టు తెలిపింది. అసెంబ్లీ కార్యదర్శి ప్రభుత్వం నుంచి వేతనం పొందుతున్నారు. ఆయన కోర్టు ఉత్తర్వులు పాటించాల్సిందే. అధికారాలను ఎంజాయ్ చేస్తా.. విధులను మాత్రం నిర్వహించనని అంటే సరికాదని పేర్కొంది. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ మెయింటనబుల్ కాదని అందుకే కొట్టివేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలిపారు. పార్టీ ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా ఎంపీగా పోటీ చేశారని చెప్పారు. వాదనల అనంతరం.. తదుపరి విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. అంతకుముందు సింగిల్ జడ్జి తీర్పును సీజే ధర్మాసనంలో



అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేశారు. స్పీకర్ నిర్ణయాల్లో హైకోర్టు జోక్యం చేసుకోకూడదని పిటిషన్‌లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే.. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి తీర్పు

## మానవ అక్రమ రవాణా కేసులో

# ఆరుగురికి జీవిత ఖైదు

**ప్రజానావ, హైదరాబాద్ :**

మొబైల్ పోయిందని పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వ్యక్తిని అక్కడి కానిస్టేబుల్ కొట్టి పంపించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాధితుడు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో జరిగింది. రాంపూర్ గ్రామానికి చెందిన తలారి కిషన్ (33) మొబైల్ ఈ నెల 5న తన గ్రామంలోనే పోయింది. అదే రోజు రాత్రి అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లాడు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ సాయిలు బాధితుడిని కొట్టి పంపించాడు. తిరిగి 6న మళ్లీ స్టేషన్‌కు వెళ్లగా.. అక్కడి పోలీసులు దుర్భాషలాడి తిట్టి మళ్లీ తిరిగి పంపించారు. దీంతో మనస్తాపానికి గురైన కిషన్ స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఇవాళ ప్రాణాలు కోల్పోయాడు. మృతికి కారణమైన కానిస్టేబుల్ సాయిలుని వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్థులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పినట్లు స్థానికులు తెలిపారు.



# బెంగళూరుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్

**చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం**

**ప్రజానావా, ఖైరతాబాద్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. నేటి నుంచి రెండు రోజుల పాటు ఆ నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోస్హల్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది.



# ఏసీబీకి చిక్కిన మహబూబ్‌నగర్ డీఈవో



**రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రవీందర్**

**ప్రజానావ, మహబూబ్‌నగర్:**

ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ గురువారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణగౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

# రేవంత్ రెడ్డి ఒకే ఒక్కడు



**పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్**

**ప్రజానావ, ఖైరతాబాద్:**

సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# బాలికల సమగ్ర అభివృద్ధికి గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్స్



**నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**

**గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్స్ ఏర్పాటుపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**ప్రజానావ, సిరిసిల్ల:**

బాలికల సమగ్ర అభివృద్ధికి దొహదపడేలా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 2024 25 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా పాఠశాలలో బాలికలకు ఉన్న సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ ఏర్పాటు, జెండర్ ఇష్యూస్ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, బాలికలకు తమకు గల హక్కులపై అవగాహన కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్ గా, గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్ గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్ గా ఉండే 2 గర్ల్స్ , మహిళా పోలీస్ కానిస్టేబుల్/ షీ టీం సభ్యులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఇటువంటి క్లబ్స్ ఏర్పాటు జరగాలని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థల్లోని మహిళలు తమ సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు జిల్లా వెబ్ పోర్టల్ లో లింక్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా పాఠశాల, కళాశాల స్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ కోసం ఫిర్యాదు పెట్టె లను ఏర్పాటు చేయాలని, ఆన్లైన్ యూ.ఆర్.ఎల్ పట్ల ప్రచారం కల్పించాలని, మహిళలు అజ్ఞాతంగా ఉంటూ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వివరాలు ఎట్టి పరిస్థితిలో బయటికి చెప్పమని కలెక్టర్ తెలిపారు.

నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ద్వారా పాఠశాల స్థాయిలో నెలకు ఒకసారి ప్రత్యేక సెషన్స్ నిర్వహించి గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్‌టీజింగ్,స్టాకింగ్, వాయిలెన్స్, చైల్డ్ అబ్యూస్ ,బాల్య వివాహాలు వంటి సమస్యల పై ఫిర్యాదుల నమోదు వాటి పరిష్కారం, ఆర్థిక అక్షరాస్యత, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన, ఆరోగ్య సమస్యలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాల పట్ల పాఠశాల బాలికలకు సంపూర్ణ అవగాహన కలిగించాలని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలు మహిళల కోసం చేపట్టిన భేటీ బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు, అనేమియా నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మహిళల శారీరక ఎదుగుదల కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారం వంటి వివిధ అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.

మహిళల వేధింపుల నివారణకు ఉన్న చట్టాలు, పోక్సో చట్టాలు, నిర్భయ యాక్ట్ ల పై ప్రచారం చేయాలని అన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఐఐటి, నీట్, న్యాయ శాస్త్రం, వంటి పోటీ పలు ఉన్నత స్థాయి పరీక్షలు, వారికి అందుబాటులో ఉన్న వివిధ రంగాలలోని కెరియర్ ఆప్షన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ/ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం డి.ఎం.&హెచ్.ఓ.వసంత రావు, పోలీస్ ,విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు**

**యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష**

**వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమిక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్


**కీలక పదవి అప్పగించేందుకు ట్రంప్ ప్రయత్నాలు**

**న్యూఢిల్లీ:**



సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్దంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు. 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు. 2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

# ఆలయంలో రూ.78 లక్షల విలువైన బంగారు నగల చోరీ



**అహ్మదాబాద్:**

పురాతన ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారికి చెందిన రూ.78 లక్షల విలువైన బంగారు నగలను ఒక వ్యక్తి దొంగిలించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 28న పావగఢ్ కొండలపై ఉన్న పురాతన మహాకాళి దేవి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయం గర్భగుడిలోకి ప్రవేశించిన దొంగ రూ. 78 లక్షల విలువైన ఆరు బంగారు హారాలు, బంగారు పూతపూసిన రెండు వస్తువులు అపహరించాడు. కాగా, ఆలయ సిబ్బంది నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ చోరీపై స్పందించారు. గుడితో పాటు పరిసర ప్రాంతాల్లోని 150కుపైగా సీసీటీవీల ఫుటేజ్‌ను పరిశీలించారు. దొంగతనం ముందు రోజు ఒక వ్యక్తి బైక్‌పై అనుమానాస్పదంగా ఆలయం వద్ద సంచరించడాన్ని గమనించారు. సూరత్‌కు చెందిన విదుర్‌భాయ్ వాసవగా గుర్తించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఇంటి నుంచి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. చోరీ చేసిన ఆలయ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఆలయం హాల్‌లోని వెంటిలేటర్ నుంచి గర్భగుడిలోకి ప్రవేశించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

**ప్రజానావ, సిరిసిల్ల:**

- సిరిసిల్ల జిల్లాలో లక్షా 90 వేల 626 ఇండ్లు గుర్తింపు
- సర్వే నిర్వహణకు 1488 ఎన్యుమరేటర్,160 మంది సూపర్వైజర్ నియామకం
- 1468 ఎనుమరేషన్ బ్లాక్ లు (ఈబీ) ఏర్పాటు
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల కు, సూపర్వైజర్లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను మాస్టర్ ట్రైనర్లకు, సూపర్వైజర్ లు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజల సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి రాజకీయ , కుల సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమగ్ర సర్వేలో భాగంగా వంద శాతం హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పూర్తి చేసుకున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నాయని గుర్తించామని, ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1488 ఎన్యుమరేటర్లు , 160 మంది సూపర్వైజర్లను నియమించామని అన్నారు. ప్రతి మండలంలోని సూపర్వైజర్లు , ఎన్యుమరేటర్లకు సర్వే నిర్వహణ వివరాల సేకరణ ఆన్ లైన్ లో డాటా ఎంట్రీ తదితర అంశాలపై తహసిల్దారులు మండల ప్రత్యేక అధికారులు శిక్షణ అందించాలని, ఈ కార్యక్రమం నేడు, రేపు పూర్తి చేసుకోవాలని, గ్రౌండ్ లెవెల్ లో సిబ్బందికి ఎటువంటి అనుమానాలు రాకుండా పకడ్బందీగా శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

నవంబర్ 9 నుంచి ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఈబి బ్లాగ్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. 15 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షెడ్యూల్ పై టామ్ టామ్ నిర్వహించాలని, ఈరోజు ఎక్కడ సర్వే చేస్తారనే విషయం ప్రజలకు తెలియజేయాలని, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ప్రతి రోజు నిర్వహించే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్ మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే ఎందుకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే సర్వే వివరాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో సేకరించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని అన్నారు. ఆన్ లైన్ లో సర్వే డేటా ఎంట్రీ పర్యవేక్షణకు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో 2 సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఓ. శ్రీనివాస చారి మండల ప్రత్యేక అధికారులు డి.ఎల్.ఎం.టి లు, సూపర్వైజర్లు ఎంపీడీవోలు తాసిల్దార్లు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఇష్యూలో అసలు దోషి రేవంతే



**రూ.800 కోట్ల నుంచి 900 కోట్లు రాకుండా అడ్డుకున్నాడు**

**రేవంత్‌ను జైలుకు పంపాలి :**

**టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి**

**ప్రజానావ, హైదరాబాద్:**

ఫార్ములా ఈ రేసు విషయంలో అసలు దోషి రేవంత్ రెడ్డి అని, ప్రస్తుతం రాష్ట్రానికి మున్సిపల్ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే.. రూ.50 కోట్లు నష్టపోవడానికి కారణమయ్యారని టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ. 800 కోట్ల నుంచి రూ.900 కోట్ల పెట్టుబడులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కావున రేవంత్‌పై చర్యలు తీసుకొని జైలుకు పంపాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఆసక్తి చూపించేలా వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో నాడు ఫార్ములా ఈ రేస్ నిర్వహించడానికి మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఎంత కష్టపడ్డారో.. రెన్యూయెబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నేను దగ్గరుండి చూశాన్నారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థను ఒప్పించి, ప్రమోటర్లను తీసుకొచ్చి విజయవంతంగా ఈవెంట్ నిర్వహించారు. మొట్టమొదటి ఫార్ములా ఈ రేస్ ఎక్కడ జరిగింది అంటే.. హైదరాబాద్ లోనే అని భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటాయి. అంతేకాదు ఈ మొబిలిటీ వీక్ పేరుతో కార్యక్రమాలుచేపట్టి ఎలక్ట్రిక్ వాహనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అలాగే ఫార్ములా ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ ఇమేజ్ వచ్చింది. అంతర్జాతీయ ప్రముఖులు, సినీ, క్రీడారంగా ప్రముఖులు హైదరాబాద్‌కు వచ్చి ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఫార్ములా ఈ రేస్ ను స్వాగతించారు. స్వయంగా ఆయన కుమారుడే ఈ రేస్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఈవెంట్‌కు ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. దాదాపు రూ.700 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రభుత్వం స్వయంగా ఖర్చు పెట్టింది తక్కువే అయినా.. రాష్ట్రానికి జరిగిన లాభం మాత్రం చాలా ఎక్కువని స్పష్టం చేశారు. 2024లో కూడా రేస్ మన రాష్ట్రంలోనే జరగాలని, మరిన్ని పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ భావించారు.

# కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

**చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం**

**ప్రజానావ, ఖైరతాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే పక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే పక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడిరచారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

# అక్రమంగా పీజీ మెడికల్ సీట్ విక్రయం

**మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ నోటీసులు**

**ప్రజానావ, హైదరాబాద్:**

పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది.

అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్క్‌లను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితో పాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

**ప్రజానావ, హైదరాబాద్:**



- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారులతో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడిరచారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యలను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమి జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీలు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీలో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న

రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు.

# రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం



**ప్రజానావ, వేములవాడ:**

సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా రాజన్న ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయ ఈఈ రాజేష్ జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 2 శనివారం నుంచి డిసెంబర్ 1 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా గురువారం రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఈఈ రాజేష్, డీఈ మహిపాల్ రెడ్డి, ఏఈ రాంకిషన్ రావులతో పాటు ప్రొటోకాల్ ఇన్‌చార్జి లక్ష్మీ నరసింహ, శానిటేషన్ ఇన్‌చార్జి శంకర్ లు జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల గంగా కళా నాటిక మండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సామూహిక కార్తీక దీపోత్సవం రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం సుహాసినీలచే సాయంత్రం 6:00 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల బీమాశంకర్, దుమాల నాగరాజు, ఘనపాటి జి.శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరం

**ప్రజానావ, అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో గుంటూరుకృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ సందర్భంగా వైసీపీ కూడా ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా సడెన్‌గా రెండు జిల్లాల్లో ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ప్రకటించడం సంచలనంగా మారింది. రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదని, తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నామని పేర్నినాని గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వాపోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డంగా పెట్టి వైసీపీ రాజకీయ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్న దృష్ట్యా వైసీపీ ఎమ్మెల్సీ పోటీ నుంచి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

# బ్యాడ్మింటన్ అకాడమీకి పీవీ సింధు భూమి పూజ





**ప్రజానావ, అమరావతి:**

విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి గురువారం పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడిరచారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమం పట్టించుకోవాలి

- ఎన్‌యూజే జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని



**ప్రజానావ, ములుగు:**

గత రెండు దశబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం సంకట స్థితిలో ఉన్నప్పటికి తరుణంలో కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కమిటీల పేరుతో కాలయాపన చేయడం వల్ల జర్నలిస్టుల సమస్యలు పెరుగుతున్నాయని అందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమ,లు చెయ్యాలని ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.

జర్నలిస్ట్ ఉద్యమ నిర్మాణంలో భాగంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఈరోజు ములుగులో జరిగింది.

ఈ సందర్భంగా పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల జర్నలిస్టులు ఎన్నో ఆర్థిక మరియు సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం చురుకుగా ముందుకు రావాలని పురుషోత్తం నారగౌని సూచించారు.

"ప్రభుత్వం ఒక్క జర్నలిస్టు యూనియన్‌ను మాత్రమే నమ్ముకుంటే, గత ప్రభుత్వం లాగా నట్టేట మునుగుతుందని అన్నారు. ప్రభుత్వ కమిటీలలో అన్ని రిజిష్టర్డు యూనియన్లకు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ. కమిటీ: ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ. జిల్లా కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ తోకల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలో చల్లగురుగుల రాజు అధ్యక్షుడిగా, సంగ రంజిత్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ పి నగేష్,

ఉపాధ్యక్షులుగా ఏ నరేష్, ఎన్ హరినాధం గౌడ్, కే మహేందర్, ఎస్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా పి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి రాజు, ఎండి హాజీజ్, జగన్ కే రాజు, కోశాధికారి పి. స్వామి, ఈసీ మెంబర్లుగాఆర్ కుమారస్వామి, కే అనిల్ కుమార్, కే రవి, ఎస్ సామరాజు, ఏ కోటి ఎన్నికయ్యారు

నూతనంగా ఎన్నికైన కమిటీ త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలులోకి తీసుకురావాలని అనిల్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం



**చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యయనం**
**వర్షకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ**

**ప్రజానావ, ఖైరతాబాద్:**

బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించారు. వీటిని పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోస్థల్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జివం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేం దుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.



# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ప్రజానావ, తూప్రాన్:**

కోనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహసిల్దార్ విజయలక్ష్మి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాల న్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యాచరణ తో ముందుకు పోవాలన్నారు ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సిద్ధం చేశన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## మత్స్యకారుల అభివృద్ధి కి కృషి చేస్తా

### రాష్ట్ర ప్రభుత్వం 66 లక్షల చేపల పిల్లల పంపిణీ చేశాం

### మత్స్యకారులకు రూ.10 లక్షల ప్రమాద బీమా

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**ప్రజానావ, మెదక్:**

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. గురువారం మెదక్ మండలం రాయిన్ పల్లి గ్రామం చెరువు లో మత్స్య అభివృద్ధి, స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100% ఉచిత చేప పిల్లల విడుదల కార్యాలయంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నతరం ఎమ్మెల్యే చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ, జిల్లాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువ చేసే వాహనాలను 40% సబ్సిడీ తో అందిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఇలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మానేగాళ్ళ రాంకిష్టయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ హన్మంత్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అర్ఐ లక్ష్మణ్, మత్స్యశాఖ సిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం, యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.



## తప్పిపోయిన యువకుడు శవమై కనిపించాడు

**ప్రజానావ, చిన్న శంకరంపేట:**

చిన్న శంకరంపేట మండలం కొరివిపల్లి గ్రామానికి చెందిన ముత్తి గళ్ళ లాలు ఈనెల 4వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటిని వెళ్లిపోయాడు బయటకు వెళ్లిపోయిన లాలు తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఈనెల 4వ తేదీన ఇంట్లోనుండి వెళ్లిపోయిన లాలు పై చిన్న శంకరంపేట పోలీస్ లు మిస్సింగ్ కేసు నమోదు చేశారు, తప్పిపోయిన లాలు (25) అనారోగ్య సమస్యలతో తనంతట తానే ఆత్మహత్య చేసుకున్నాడని కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై నారాయణగౌడ్ తెలిపారు.

## కొనుగోళ్లపై నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**

**ప్రజానావ, నిజాంపేట:**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేయాలని మండల వ్యవసాయాధికారి సోమలుంగారెడ్డి అన్నారు. గురువారం రోజున మండల పరిధిలోని నందిగామ, బచ్చురాజ్ పల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోళ్లపై నిర్వాహకులకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.



## పాఠశాలలో క్రీడా సామగ్రి అందజేసిన గ్రీన్ సోలార్ కంపెనీ

**ప్రజానావ, నార్సింగి:**

నార్సింగి మండల పరిధి గ్రామమైన శంకాపూర్ గ్రామంలోని గ్రీన్కో సోలార్ కంపెనీ యాజమాన్యం ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా ఈ సంవత్సరం కూడా శంఖాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్.జి బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం తరపున క్లస్టర్ ఎస్ బాబు, సైట్ ఇన్చార్జి మహేష్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు కంపనీ తరపున ఆట వస్తువులను అందజేస్తామని, గడిచిన సంవత్సరం విద్యార్థులకు బెంచీలు, ఆట వస్తువులు జీ.కే బుక్స్ లాంటివి అంద జేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి, గ్రీన్కో సోలార్ కంపెనీ సిబ్బంది గణేష్, సాయి బాబు, మహేష్ గౌడ్, అభిలాష్ గౌడ్, ఉపాధ్యాయులు స్రవంతి, భవాని, విజయ లక్ష్మి, గీత, విద్యార్థులు పాల్గొన్నారు.




## మాస్టర్ మైండ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమం

**ప్రజానావ, జగదేవ్ పూర్:**

ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమం సంధర్భంగా జగదేవ్ పూర్ మాస్టర్ మైండ్ స్కూలు వారి అధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రాథమిక అరోగ్య కేంద్రం వరకు ర్యాలీ తీయడం జరిగింది. అనంతరం బస్ స్టాండు నందు మరియు గాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి పీహెచ్ సి నందు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో స్కూలు విద్యార్థులు డాక్టరు ని పలు సందేహాలను వ్యక్తపరిచి సందేహాలను నివృత్తి పరచుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొగ్రాము ఆఫిసర్ డాక్టరు ఆనంద్ గారు ముఖ్య అతిధిగా విచ్చేసినారు.డాక్టరు సత్యప్రకాశ్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్ శ్రీమతి గారు ,పి హెచ్ సి స్టాఫ్ ,ఆశా కార్యకర్తలు ,మాష్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం శ్రీ పి రాఘవేంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ఇంచార్జిల నర్సింములు ,మరియు పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి యువకులు సాయం

**ప్రజానావ, నిజాంపేట:**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి గ్రామస్థుల సహకారంతో 65 వేల రూపాయలు సహాయాన్ని అందజేశారు. ఇమేరకు మండల కేంద్రానికి చెందిన గేరుగంటి శివకుమార్ గత నెల రోజుల క్రితం మరణించగా మృతుని కుటుంబా ఆర్థిక పరిస్థితితులు బాగోలేనందున గ్రామ యువకులు కలిసి గురువారం రోజున 65 వేల రూపాయలు సహాయం అందించారు. ఇలానే దాతలు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కుటుంబానికి సహాయం యువకులకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జీపీ స్వామి, గేరుగంటి బాబు, పంజా బాబు, వడ్ల నాగరాజు, జాల రవి, మాసుల నాగరాజు, పవన్, షాదుల్ తదితరులు ఉన్నారు.



## నార్సింగిలో 5975 ఎకరాల్లో వరి సాగు



**ప్రజానావ, నార్సింగి:**

నార్సింగి మండల వ్యాప్తంగా పన్నెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏడు, సొసైటీల ఆధ్వర్యంలో 4, రైతు ఉత్పత్తి దారుల సంఘం నుంచి ఒకటి ఏర్పాటు చేశామని ఇంచార్జీ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మేంగని యాదగిరి తో పాటు వరి పంటల క్షేత్ర స్థాయి పర్యటన చేసి పంటలను పరిశీలించారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా 5975 ఎకరాలలో వరి పంట పండి నట్టు, దానితో వరి దిగుబడి పన్నెండు వేల ఐదు వందల నుంచి పధ్నాలుగు మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం వస్తుందని, అందులో నుంచి 540 సన్నరకం వడ్లు వేసారని, దానితో ఒక మెట్రిక్ టన్ను సన్న వడ్లు వచ్చే అవకాశం ఉందని, దానికి తగ్గట్టుగానే అన్ని ఏర్పాట్లు జరిగాయని అన్నారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుంచి లబ్ధి పొందాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**డాక్టర్ మోహన్ నాయక్**

**ప్రజానావ, రామాయంపేట:**

మెదక్ జిల్లారామయంపేట మున్సిపాలిటీలో. గూగుల్ తౌరియా నాయక్ 15 రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబంలో చనిపోవడం జరిగింది అట్టి విషయాన్ని లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ అన్న గారికి వారి కుటుంబ పరిస్థితులు అన్నగారికి వివరించగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో. గూగుల్ శ్రీనివాస్ నాయక్. రవి నాయక్. నెరునాయక్. శంకర్ నాయక్. గణేష్ నాయక్. తాండ పెద్ద మనుషులు తదితరులు పాల్గొనడం జరిగింది



## ఆవాలతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రం

**ప్రజానావ, గజ్వేల్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు రేవంత్ చిత్రాన్ని అవాలతో అత్య అద్భుతంగా చిత్రించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కి ఆ చిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్య మంత్రి చిత్రం చిత్రించి ఆయన కళ ఎంత గొప్పదో తెలియ జేశారు. ఇలాంటి కళాకారులు మన గ్రామంలో ఉండడం మన అదృష్టం అన్నారు. సామాజికంగా, ధార్మికంగా ముందుండి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన రామకోటి రామరాజు గారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మరెన్నో కళలలు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్క రాములు, సాధక్ పాషా, స్వామి, కొడకండ్ల బాలు, అహ్మదిపుర్ బాలు, దప్పు గణేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# డబ్ల్యూపీఎల్ రిటెన్షన్ జాబితా విడుదల




**ముంబై:**

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్లూపిఎల్) సీజన్ 2025కు సంబంధించిన వేలం పాట త్వరలో జరుగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాము రిటైన్ చేసుకున్న క్రికెటర్ల జాబితాను ఆయా ఫ్రాంచైజీలు గురువారం విడుదల చేశాయి. రిటైన్ చేసుకునే ఆటగ్లా జాబితాను ప్రకటించడానికి గురువారంతో గడువు ముగిసింది. దీంతో ఆయా ఫ్రాంచైజీలు జాబితాను ప్రకటించాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన, రిచా ఘోష్, సోఫీ డివైన్, ఎక్తా బిస్త్, రేణుకా సింగ్ తదితరులను రిటైన్ చేసుకుంది. ఇక ముంబై ఇండియన్స్ కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్‌ను అట్టిపెట్టుకుంది. హేలీ మాథ్యూస్, నాట్ సివర్, అమేలియా కేర్, యాస్తికా భాటియా, షబ్నమ్ ఇస్లాయిల్ తదితరులు జటుటలో ఉన్నారు. ఇక ఢిల్లీ క్యాపిటల్ మెగ్ లానింగ్‌ను తిరిగి కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించింది. జెమీమా రోడ్రిగ్స్, అరుంధతి రెడ్డి, మారిజెన్ కాప్, అన్నాబెల్ సదర్లాండ్ తదితరులను జట్టు రిటైన్ చేసుకుంది. యూపి వారియర్స్ కూడా తమ రిటైన్ క్రికెటర్ల జాబితాను ప్రకటించింది. చమరి ఆటపట్టు, అలిస్సా హీలీ, సెహ్రావత్, తహ్లియా మెక్‌గ్రాత్, రాజేశ్వరి గైక్వాడ్‌లను జట్టు అట్టిపెట్టుకుంది. గుజరాత్ జెయింట్స్ ఆష్లీ గార్‌డ్‌నర్, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, బెత్ మూనీ తదితరులను రిటైన్ చేసుకుంది.

# భుజాలు తడుముకుంటున్న కేటీఆర్

**ప్రజానావ, మహబూబాబాద్:**

'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంట్టారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల రఝన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.



- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- చట్టం తనపని తాను చేసుకుపోతుంది
- రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

# వెస్టిండీస్‌కు వన్డే సిరీస్





**బార్బడోస్:**

ఇంగ్లండ్‌తో జరిగిన మూడో, చివరి వన్డేలో ఆతిథ్య వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో విండీస్ 21తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (74) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సామ్ కరన్ (40), మౌస్లి (57), ఓవర్టన్ (32), జోఫ్రా ఆర్చర్ 38 (నాటౌట్) తమవంతు పాత్ర పోషించారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 43 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ బ్రాండన్ కింగ్, కిసీ కార్టిలు సెంచరీలతో జట్టును గెలిపించారు. కింగ్ 117 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్స్‌తో 102 పరుగులు చేశాడు. ఇక ధాటిగా ఆడిన కార్టి 114 బంతుల్లోనే 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 128 పరుగులు సాధించాడు. దీంతో విండీస్ అలవోక విజయంతో సిరీస్ దక్కించుకుంది.

**రైటప్**

ఉస్మానియా యూనివర్శిటీ అంతర్ కళాశాల జూడో పోటీల్లో ఛాంపియన్‌గా నిలిచిన లార్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ టీమ్, ఐఎస్ఎల్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ఓయు పరిధిలోని వివిధ కళాశాలల జట్లు పాల్గొన్నాయి.

# నగరంలో తళుక్కుమన్న జాన్వీకపూర్



**మధురానగర్ హనుమాన్ ఆలయంలో పూజలు**

**ప్రజానావ, హైదరాబాద్:**

దేవర బ్యూటీ జాన్వీ కపూర్ నగరంలో తళుక్కున మెరిసింది. అతి తక్కువ కాలంలోనే తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు గ్లామరస్ పాత్రలు పోషిస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో మెరిసింది. ఇక ఇటీవలే యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది జాన్వీ. సినిమాల సంగతి పక్కన పెడితే జాన్వీకి భక్తి ఎక్కువే. అందుకే తన తల్లి పుట్టిన రోజు, అలాగే తన బర్త్ డే రోజున తప్పకుండా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటుంది. ఇక ప్రస్తుతం రామ్ చరణ్ సినిమా కోసం ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటోంది జూనియర్ శ్రీదేవి. షూటింగ్ నుంచి కాస్త విరామం, తీరికదొరికినప్పుడల్లా సిటీలోని గుళ్లను తిరగేస్తోందీ అందాల తార. తాజాగా హైదరాబాద్ హనుమాన్ టెంపుల్‌లోనూ ప్రత్యేక పూజలు చేసింది జాన్వీ. తాజాగా గురువారం అమీర్ పేట దగ్గరలోని మధురానగర్ ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చింది జాన్వీ కపూర్. సుమారు అరగంట పాటు ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం ఈమెకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. జాన్వీ వచ్చిందని తెలిసి, గుడి దగ్గరకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతోంది.

# కుర్రాళ్లకు సవాల్




**నేడు సౌతాఫ్రికాతో తొలి టీ20**

**డర్బన్:**

సౌతాఫ్రికాతో జరిగే నాలుగు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం డర్బన్ వేదికగా మొదటి టి20 జరుగనుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌కు కెప్టెన్ సూర్యకుమార్‌తో పాటు సంజు శాంసన్ ప్రత్యేక ఆకర్షణగా మారాడు. వరుస అవకాశాలు లభిస్తున్నా దాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవడంలో సంజు ఆశించిన విధంగా సక్సెస్ కావడం లేదు. కనీసం ఈ సిరీస్‌లోనైనా అతను మెరుగైన ప్రదర్శన చేస్తాడా లేదా అనేది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిసోంది. మరోవైపు ఐడెన్ మార్‌క్రమ్ సారథ్యంలోని సౌతాఫ్రికా కూడా సిరీస్‌పై కన్నేసింది. టి20 వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత ఇరు జట్ల మధ్య జరుగుతున్న తొలి పోరు ఇదే కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో సిరీస్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. భారత కాలమానం ప్రకారం రాత్రి 8.30 గంటల నుంచి ఈ మ్యాచ్ జరుగుతుంది.

**భారీ ఆశలతో..**

సిరీస్‌లో టీమిండియా భారీ ఆశలతో బరిలోకి దిగుతోంది. ఇటీవల సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైన సంగతి తెలిసిందే. ఇలాంటి స్థితిలో పూర్తిగా భిన్నమైన జట్టుతో బరిలోకి దిగిన టీమిండియా కనీసం ఈ సిరీస్‌లోనైనా మెరుగైన ప్రదర్శనతో విజేతగా నిలువాలని భావిస్తోంది. భారత్ ఈసారి పూర్తిగా యువ ఆటగాళ్లతోనే బరిలోకి దిగుతోంది. టి20 స్పెషలిస్ట్, భారత సారథి సూర్యకుమార్‌పై అందరి దృష్టి నిలిచింది. జట్టును ముందుండి నడిపించాల్సిన బాధ్యత అతనిపై నెలకొంది. టి20లలో సూర్యకు కళ్లు చెదిరే రికార్డు ఉంది. ఇక సౌతాఫ్రికాపై అతని రికార్డు మరింత అద్భుతంగా ఉంది. ఇలాంటి స్థితిలో జట్టు అతనిపైనే భారీ ఆశలు పెట్టుకుంది. సంజు శాంసన్ రూపంలో మరో పదునైన అస్త్రం భారత్ వద్ద ఉండనే ఉంది. శాంసన్ కూడా తన పాత్రకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కనిపిస్తున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా శాంసన్‌కు ఉంది. ఇక అభిషేక్ శర్మ రూపంలో విధ్వంసక బ్యాటర్ ఉండనే ఉన్నాడు. అతను తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే ప్రత్యర్థి జట్టు బౌలర్లకు కష్టాలు ఖాయం. తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రింకు సింగ్ తదితరులతో భారత బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. అంతేగాక అర్ష్‌దీప్ సింగ్, అవేశ్ ఖాన్, వరుణ్ చక్రవర్తి, విజయ్‌కుమార్ వైశాక్ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు కూడా జట్టులో ఉన్నారు. దీంతో భారత్ సిరీస్‌లో ఎలాగైన విజయం సాధించాలని తహతహలాడుతోంది.




**ఫేవరెట్‌గా సఫారీ టీమ్..**

మరోవైపు ఆతిథ్య సౌతాఫ్రికా టీమ్ కూడా సిరీస్‌పై కన్నేసింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే క్రికెటర్లకు జట్టులో కొదవలేదు. కెప్టెన్ మార్‌క్రమ్ జట్టుకు ప్రధాన అస్త్రంగా మారాడు. రిజా హెండ్రిక్స్, రియాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, మార్కో జాన్సన్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. కొయెట్జి, కేశవ్ మహారాజ్, పీటర్ తదితరులతో బౌలింగ్ కూడా బాగానే ఉంది. సొంత గడ్డపై ఆడుతుండడం సౌతాఫ్రికాకు మరింత కలిసి వచ్చే అంశంగా చెప్పాలి.



# ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

**మధ్యలో నిబంధనలు మార్చరాదు**
**సుప్రీంకోర్టు కీలక తీర్పు**


**న్యూఢిల్లీ:**

సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి.

మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బంది పెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

# డబ్ల్యూపీఎల్ 2025 రిటెన్షన్
## ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుందంటే?

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. అంతకంటే ముందు వేలం నిర్వహించనున్నారు. దీంతో ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి నవంబర్ 7 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఇచ్చారు. ఆ గడువు ముగియడంతో ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుంది, ఎవరిని వదిలేసింది అనే వివరాలను వెల్లడించారు. వేలంలో ఒక్కో ఫ్రాంఛైజీ రూ.15 కోట్లు ఖర్చు పెట్టడానికి అనుమతి ఇచ్చారు. వేలం ఎప్పుడు నిర్వహిస్తారనేది ఇంకా ప్రకటించలేదు. ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుందంటే..




**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

స్మృతి మంధాన, ఎస్ మేఘన, రిచా ఘోష్, ఎలీస్ పెర్రీ, జార్జియా వేర్‌హామ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభనా, సోఫీ డివైన్, రేణుకా సింగ్, సోఫీ మోలినెక్స్, ఏక్తా బిష్ట్, కేట్ క్రాస్, కనికా అహుజా, డానివ్యాట్ (యూపీ వారియర్స్ నుంచి ట్రేడ్).

**ముంబయి ఇండియన్స్**

అమన్‌జోత్ కౌర్, అమేలియా కెర్, క్లో ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), హేలీ మాథ్యూస్, జింతిమణి కలిత, నాట్ సివర్, పూజా వస్త్రాకర్, సైకా ఇషాక్, యాస్తికా భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, ఎస్ సజన, అమన్‌దీప్ కౌర్, కీర్తన బాలకృష్ణన్.

**ఢిల్లీ క్యాపిటల్స్**

అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జోనాస్సెన్, మారిజెన్ కాప్, మెగ్ లానింగ్ (కెప్టెన్), మిన్ను మణి, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.

**యూపీ వారియర్స్**

అలిస్సా హీలీ, అంజలి శర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, చమరి ఆటపట్టు, రాజేశ్వరి గైక్వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎకిల్‌స్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్, తహ్లియా మెక్‌గ్రాత్, వృందా దినేష్, పూనమ్ ఖేమ్నార్, సైమా ఠాకూర్, గౌహెర్ సుల్తానా.

**గుజరాత్ జెయింట్స్**

ఆష్లీ గార్డ్‌నర్, బెత్ మూనీ, దయాళన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, మేఘనా సింగ్, కష్వీ గౌతమ్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, సయాలీ సత్‌గారే

## కోహ్లి.. ర్యాంకుల్లోనూ పతనం



**న్యూఢిల్లీ:** విరాట్ కోహ్లి అంటే రికార్డులకు చిరునామా. పరుగుల రారాజుగా పేరు. కానీ కొన్నేళ్లుగా అతని ప్రదర్శన పడిపోతూ వస్తోంది. ఒకప్పుడు అలవోకగా సెంచరీలు బాదిన అతను.. ఇప్పుడు క్రీజులో కుదురుకోవడానికి తంటాలు పడుతున్నాడు. గతంలో అన్ని ఫార్మాట్లలోనూ నంబర్‌వన్ ర్యాంకు అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచిన అతను.. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో దిగజారుతున్నాడు. బుధవారం ఐసీసీ ప్రకటించిన టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అతను 22వ స్థానానికి పడిపోయాడు. దశాబ్ద కాలంలో టాప్20 నుంచి కోహ్లి స్థానం గల్లంతవడం ఇదే తొలిసారి. చివరగా 2014 డిసెంబర్‌లో అతను 20 లోపు స్థానాల్లో చోటు దక్కించుకోలేదు. అప్పుడు ఇంగ్లాండ్ పర్యటనలో అయిదు టెస్టుల సిరీస్‌లో కేవలం 13.4 సగటు మాత్రమే నమోదు చేయడంతో ర్యాంకుల్లో పతనమయ్యాడు. ఆ తర్వాత గొప్పగా పుంజుకున్న కోహ్లి 2018లో నంబర్‌వన్ టెస్టు బ్యాటర్‌గా ఎదిగాడు. ఇప్పుడు న్యూజిలాండ్‌తో సిరీస్‌లో 15.50 సగటుతో 93 పరుగులే చేయడంతో మరోసారి ర్యాంకుల్లో పడిపోయాడు.

కెప్టెన్ రోహిత్ శర్మ 26వ స్థానంలో ఉన్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో చివరి టెస్టులో భారత్ ఓడినప్పటికీ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అర్ధశతకాలు చేసిన పంత్ అయిదు స్థానాలు ఎగబాకి టాప్10లోకి తిరిగొచ్చాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకున్నాడు. పంత్ కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకు 5. 2022 జులైలో ఆ స్థానాన్ని దక్కించుకున్నాడు. అదే ఏడాది చివర్లో తీవ్రమైన రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డ పంత్.. ఇప్పుడు మళ్లీ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ స్థానం దక్కించుకునే దిశగా సాగుతున్నాడు. టీమ్‌ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓ ర్యాంకు తగ్గి నాలుగో స్థానంలో నిలిచాడు. శుభ్‌మన్ గిల్ నాలుగు స్థానాలు మెరుగై 16వ ర్యాంకుకు చేరుకున్నాడు. రూట్, విలియమ్సన్, హ్యారీ బ్రూక్ వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. బౌలర్ల జాబితాలో జడేజా రెండు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకు సొంతం చేసుకున్నాడు. అశ్విన్ నాలుగు నుంచి అయిదుకు పడిపోయాడు. బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. రబాడ అగ్రస్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్2లో ఉన్న జడేజా, అశ్విన్ స్థానాల్లో ఎలాంటి మార్పు లేదు.

## సఫారీలతో నాలుగు టీ20లు.. ఫోకస్ అంతా సంజు శాంసన్‌పైనే: అనిల్ కుంబ్లే



**న్యూఢిల్లీ:** నాలుగు టీ20 మ్యాచ్‌ల సిరీస్ కోసం టీమ్‌ఇండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. నవంబర్ 8న డర్బన్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్‌లో ఫోకస్ అంతా సంజు శాంసన్‌పైనే ఉంటుందని భారత మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. సంజు నిలకడగా రాణించకపోవడమే అందుకు కారణమని కుంబ్లే తెలిపాడు. దాదాపు పదేళ్ల క్రితం భారత జట్టులోకి వచ్చిన శాంసన్ ఇప్పటికీ తన స్థానాన్ని పదిలం చేసుకోలేదు. నిలకడ లేమి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో సంజు విఫలమయ్యాడు. దీంతో అతడిని కొన్నిసార్లు తుది జట్టు నుంచి తప్పించడం లేదా జట్టులోకి తీసుకోకపోవడం చేశారు. అయితే, ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20లో మాత్రం శాంసన్ సెంచరీ బాదాడు. ఇప్పుడు అతను సఫారీలతో టీ20 సిరీస్‌కు ప్రధాన వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు.

## టెస్టుల్లో పునరాగమనంపై స్పందించిన సూర్యకుమార్ యాదవ్

**న్యూఢిల్లీ:** భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో పునరాగమనం చేస్తాడని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుదీర్ఘ ఫార్మాట్‌లో తన రీ ఎంట్రీపై సూర్యకుమార్ స్పందించాడు. ఈ విషయంలో తాను తొందరపడటం లేదని, దానికి అవసరమైన సమయాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. ప్రస్తుతం సూర్య సౌతాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాడు. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభంకానున్న సందర్భంగా సూర్యకుమార్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను భారత్ 03తో కోల్పోవడంతో రోహిత్ శర్మపై ఒత్తిడి ఉంటుందా అని సూర్యకుమార్‌ను ప్రశ్నించగా అతడు ఈ విధంగా సమాధానమిచ్చాడు. ‘‘క్రీడల్లో గెలుపు ఓటములు సహజం. గెలవడం కోసం అందరూ కష్టపడతారు. కొన్నిసార్లు గెలుస్తాం. మరికొన్ని సార్లు ఓడతాం. జీవితంలో సమతుల్యత అనేది ముఖ్యమైంది. ఈ విషయంలో నేను రోహిత్ భాయ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. విజయాలు సాధించినా, అపజయాలు ఎదురైనా అతని క్యారెక్టర్‌లో మార్పును ఎన్నడూ చూడలేదు. అతను ఒక ఆటగాడిగా, నాయకుడిగా ఎదగడం నేను



చూశాను’’ అని సూర్య పేర్కొన్నాడు.

**ఆటగాళ్లు ఏం ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవాలి**

నాయకుడిగా, నా బ్యాటింగ్ శైలి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. నేను కెప్టెన్‌గా దూకుడుగా ఉండలేను. కానీ, మన చుట్టూ ఏం జరుగుతుందో అర్థం చేసుకోవాలి. మా ఆటగాళ్లు ఏం ఆలోచిస్తున్నారో అర్థం చేసుకుంటాను. ప్రతి ఒక్కరికి వద్ద నైపుణ్యాలుంటాయి. వారు తమ సత్తా నిరూపించుకోవాలనుకుంటారు. వారికి స్వేచ్ఛ ఇవ్వాలి. మైదానం వెలుపల ప్లేయర్లతో చాలా సమయం గడుపుతాను. వారి బలబలాలను అంచనా వేస్తా. ఒత్తిడి, క్లిష్ట సమయాల్లో వారు జట్టుకు ఎలా ఉపయోగపడతారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాను. టెస్టుల్లో పునరాగమనం సమయం వచ్చినప్పుడు అది దానంతటదే జరుగుతుంది. నేను అన్ని దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆడుతున్నా. అది రెడ్ బాల్ లేదా వైట్ బాల్ క్రికెట్ ఏదైనా కావొచ్చు’’ అని సూర్యకుమార్ వివరించాడు.

## రాహుల్ ఏం చేస్తాడో?



**ముంబై:** ఆస్ట్రేలియాఎతో తొలి అనధికార టెస్టులో 7 వికెట్ల తేడాతో చిత్తయిన భారత్‌ఎ.. ఆ జట్టుతో రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండు జట్ల మధ్య రెండో అనధికార టెస్టు గురువారమే ఆరంభం కానుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మీదే నిలవనుంది. వరుస వైఫల్యాలతో భారత తుది జట్టులో చోటు కోల్పోయిన రాహుల్.. ఆస్ట్రేలియాతో ఈ నెల 22 నుంచి మొదలయ్యే బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో ఆడతాడా లేదా అన్నది ఈ మ్యాచ్ ప్రదర్శన మీదే ఆధారపడి ఉంది. టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుది జట్టులో అతడికి చోటు దక్కడం సందేహంగా మారింది. ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఆడిన అనుభవం ఉన్న రాహుల్.. తొలి అనధికార టెస్టులో తేలిపోయిన భారత్‌ఎకు అండగా నిలవాల్సిన అవసరముంది. మరో టీమ్‌ఇండియా ఆటగాడు ధ్రువ్ జురెల్ సైతం ఈ మ్యాచ్‌లో ఆడబోతున్నాడు. టెస్టు సిరీస్ ముంగిట అతడికీ ఈ మ్యాచ్ కీలకమే. బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి ఎంపికైన ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ సైతం ఈ మ్యాచ్‌ను సరిగా ఉపయోగించుకోవాలని భావిస్తున్నాడు. అతడితో కలిసి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టును నడిపించనున్నాడు.

## షమీ లేకపోవడం లోటే: కమిన్స్



**ఆడిలైడ్:** భారత్‌తో జరగబోయే ఐదు టెస్టుల సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నట్లు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. ఓ ఇంగ్లిష్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విశేషాలను వెల్లడించాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌తోపాటు బోర్డర్ గావస్కర్ ట్రోఫీని (బీజీటీ 2024) టీమ్‌ఇండియా హ్యాట్రిక్ కొట్టనీయకుండా చూస్తామని స్పష్టం చేశారు. రోహిత్, విరాట్, రిషభ్, బుమ్రా వంటి ప్లేయర్లు ఉన్న భారత్‌ను అడ్డుకోవడం కఠిన సవాల్‌తో కూడుకున్నదేనని పేర్కొన్నాడు. షమీ లేకపోవడం పర్యటక జట్టుకు నష్టమేనని తెలిపాడు. ‘‘బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కోసం సన్నద్ధత బాగుంది. గతం కంటే మెరుగైన ప్రదర్శన చేస్తాం. ఈసారి ఎలాగైనా ట్రోఫీని దక్కించుకుంటాం. సొంత ప్రేక్షకుల మధ్య ఆడటం ఎప్పటికీ ప్రత్యేకమే. గత రెండు సార్లు భారత్ నెగ్గడంతో ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. మా జట్టులోని స్థానాలపైనా చర్చ సాగుతోంది. డేవిడ్ వార్నర్‌ను ఎవరితో భర్తీ చేస్తారనేది ఉత్కంఠ కలిగిస్తోంది. అయితే, ఆటగాళ్ల విషయంలో స్పష్టతతో ఉన్నాం. కామెరూన్ గ్రీన్ లేకపోవడం మాకు ఇబ్బందే. అదే సమయంలో మహ్మద్ షమీ గాయం కారణంగా దూరం కావడం భారత్‌కు లోటే. కానీ, క్రికెట్‌లో ఇలాంటివన్నీ సర్వసాధారణమే. తప్పకుండా మరొక ప్లేయర్ రెడీగా ఉంటారు.

రోహిత్, విరాట్ వంటి బ్యాటర్లు ఇప్పుడు ఫామ్‌లో లేరు. కానీ, వారిని తక్కువగా అంచనా వేయం. భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను నిశ్శబ్దంగా ఉంచడంపైనే మేం దృష్టిసారించాం. వీరితో పోలిస్తే రిషభ్ పంత్ అత్యంత డేంజర్ అని ఇప్పటికే చెప్పా. మరోసారి అదే మాటమీద ఉంటా. ఆసీస్‌పై చెలరేగి ఆడతాడు. ఈసారి మాత్రం పంత్‌కు అడ్డుకట్ట వేసేందుకు మంచి ప్లాన్స్ ఉన్నాయి. భారత ఆటగాళ్లూ పేస్ పిచ్‌లపై బాగా ఆడుతున్నారు. పెర్త్, అడిలైడ్ పిచ్‌లు ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇక్కడ మాత్రం వారిని నిలువరిస్తామని భావిస్తున్నా. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడంపై ఇప్పుడు దృష్టిసారించడం లేదు. ఒక్కో మ్యాచ్‌ను గెలిచి ముందుకుసాగుతాం’’ అని కమిన్స్ వెల్లడించాడు.

# కొడుముంజ కిడ్నాప్ నిందితుల అరెస్ట్

### ఇద్దరికి రిమాండ్, పరారీలో నలుగురు
### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టౌన్ సీఐ వీరప్రసాద్




**ప్రజానావ, వేములవాడ:**


వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన పల్లపు భీమా బాయి ని కిడ్నాప్ చేసిన నిందుతులను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వీరప్రసాద్ తెలిపారు. కొడుముంజకు చెందిన శ్రీను అనే వ్యక్తి బండ పని మేస్త్రీగా పనిచేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన లాలు నాగురావ్ అతని భార్య పంచకుల బాయి మరో నలుగురు కలిపి కొడుముంజకు చెందిన భీమాబాయి ని కిడ్నాప్ చేసి మహారాష్ట్రలోని నాందేడ్ కు తీసుకెళ్లారు. భీమా బాయి మనమడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రెండు బృందాలు నాందేడ్ కు వెళ్లడం జరిగింది. అక్కడ పోలీసులు సహకారంతో నిందితులను పట్టుకొచ్చినట్లు వివరించారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు సీఐ పేర్కొన్నారు. వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంపై ఎస్పీ సిబ్బందిని అభినందించారు.



## కమల్‌హాసన్ బర్త్‌డే స్పెషల్ వచ్చేసింది.. 'థగ్ లైఫ్' స్పెషల్ టీజర్ చూశారా

కమల్‌హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఎన్నో రోజుల నుంచి అభిమానులు ఎదురుచూస్తున్నారు. నేడు ఈ మల్టీ టాలెంటెడ్ హీరో బర్త్‌డే సందర్భంగా టీమ్ అప్‌డేట్ ఇచ్చింది. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ టీజర్ విడుదల చేసింది. వచ్చే ఏడాది జూన్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపింది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా 'థగ్ లైఫ్' సిద్ధమవుతోంది.

'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ మణిరత్నం కాంబోలో 36 సంవత్సరాల తర్వాత వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్రిష కథానాయిక. మలయాళ నటుడు జోజు జార్జ్‌తో పాటు హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మి ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు.




## ఒకేసారి మూడు బాణాలు వేసే నేర్పరి

పురాణ పాత్రలతో సినిమాలు విరివిగా తెరకెక్కుతున్నాయి. పురాణాల్ని వర్తమాన కాలంతో ముడిపెడుతూ సినిమాల్ని తెరకెక్కించడం ఇప్పుడొక ట్రెండ్‌గా మారింది. ఆ వరసలో రూపొందనున్న మరో చిత్రం... 'త్రిబాణధారి బర్బరిక్'. భీముడి మనవడు, ఘటోత్కచుడి కుమారుడైన బార్బరికుడి కథతో ఈ చిత్రం రూపొందుతోంది. సత్యరాజ్, వశిష్ఠ ఎన్.సింహ, సాంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్టా రాజేంద్ర, ఉదయభాను కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తుండగా, విజయపాల్ రెడ్డి అదిదల నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి సమర్పకులు. బుధవారం మోషన్ పోస్టర్‌ని విడుదల చేశారు. ప్రపంచం గుర్తించని ఓ గొప్ప యోధుడు... అనే మాటలతో మొదలైన ఈ పోస్టర్‌లో వెయ్యేనుగుల బలశాలి బలభీముడి మనవడిని, ఘటోత్కచుడికి కొడుకుని... అనే సంభాషణలు ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రస్తుతం ఈ చిత్ర నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. "ఏకకాలంలో మూడు బాణాలు వేయడంలో నేర్పరి బర్బరికుడు. ఆయన కథని నేటి కాలంతో ఎలా ముడిపెట్టామన్నది ఇందులో కీలకం. ఇన్ఫ్యూషన్ బ్యాండ్ దీనికి స్వరాలు సమకూర్చింద"ని తెలిపాయి సినీ వర్గాలు.

# 'అఖండ2'లో బాలకృష్ణ పాత్ర ఇదేనా.. నిజంగా తాండవమే!



బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రం 'అఖండ 2 తాండవం'. ఇటీవలే పూజాకార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. వీళ్లిద్దరి మాస్ కాంబినేషన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై తాజాగా ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో బాలకృష్ణ శివ భక్తుడిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.రియల్ లైఫ్‌లోనూ బాలకృష్ణ సంప్రదాయాలకు ఎంత విలువనిస్తారో తెలిసిందే.ఆయనకు దైవభక్తి ఎక్కువ. ఇప్పుడు 'అఖండ2'లో ఇలానే కనిపించనున్నారట. ఆచారాల కోసం పోరాడే పాత్రకు ప్రాణం పోయనున్నట్లు టాక్ వినిపిస్తుంది. దీని మొదటి భాగంలోనూ బాలకృష్ణ శివ భక్తుడిగా కనిపించి ప్రేక్షకుల్లో ఆకట్టుకున్నారు. ఇప్పుడు రెండో భాగంలో ఆయన పాత్ర మరింత పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. దేవాలయాలను, వాటి పవిత్రతను కాపాడే పాత్రలో ఆయన కనిపించనున్నట్లు సమాచారం. ఈ పవర్‌ఫుల్ పాత్రకు బోయపాటి డైలాగులు మరింత శక్తినిచ్చేలా ఉన్నాయి. ఇప్పటికే టైటిల్ రివీల్ కార్యక్రమం రోజు బాలకృష్ణ చెప్పిన డైలాగు వైరల్‌గా మారింది. అలాంటి డైలాగులు ఈ చిత్రంలో ఎన్నో ఉండనున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి. హిందూ గ్రంథాల్లో జోక్యం చేసుకొని వాటిని నాశనం చేయాలని ప్రయత్నించే కొందరు దుర్మార్గులను అంతం చేసే పాత్రలో బాలయ్య కనిపిస్తారట. ఇక ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఇది రూపొందనుంది. మాములుగానే బాలకృష్ణబోయపాటి కాంబినేషన్‌కు ప్రత్యేకమైన అభిమానులు ఉంటారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' భారీ విజయాన్ని అందుకున్నాయి. 2021లో వచ్చిన 'అఖండ' భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాలయ్య కెరీర్‌లోనే పెద్ద హిట్ చిత్రాల జాబితాలో చేరింది. అందులో ఈ నందమూరి హీరో ద్విపాత్రాభినయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్‌గా రానున్న 'అఖండ 2 తాండవం'పై అంచనాలు నెలకొన్నాయి.

# రివ్యూ: సిటడెల్: హనీ బన్నీ.. సమంత, వరుణ్‌ధావన్‌ల స్పై థ్రిల్లర్ ఎలా ఉంది?

వెబ్‌సిరీస్: సిటడెల్: హనీ బన్నీ; నటీనటులు: వరుణ్ ధావన్, సమంత, కేకే మేనన్, సికందర్ ఖేర్, షకీబ్ సలీమ్, సిమ్రన్ తదితరులు; రచన: సీత.ఆర్ మేనన్, రాజ్ అండ్ డీకే; దర్శకత్వం: రాజ్ అండ్ డీకే; స్ట్రీమింగ్ వేదిక: అమెజాన్ ప్రైమ్ వీడియో 'ఫ్యామిలీమ్యాన్', 'ఫర్జీ' వంటి విజయవంతమైన సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం రాజ్ అండ్ డీకే. తాజాగా వరుణ్ ధావన్, సమంత కీలక పాత్రల్లో రూపొందించిన సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ'. ఓటీటీలోకి వచ్చిన ఈ సిరీస్ ఎలా ఉంది? ఏ మేరకు వినోదాన్ని పంచింది. జేమ్స్ బాండ్ మూవీల దగ్గరి నుంచి మిషన్ ఇంపాజిబుల్ వరకూ స్పై యాక్షన్ జానర్‌లో సినిమా అయినా, ఇప్పుడు అలరిస్తున్న వెబ్‌సిరీస్‌లైనా కథా వస్తువు ఒకటే. ప్రపంచాన్ని శాసించి, తన గుప్పిట్లో పెట్టుకోవాలని కలలుగనే ఒక నియంత. అందుకు అవసరమైన ఆయుధాలు.. పరికరాలను సంపాదించి వాటిని నియంత్రించడం ద్వారా తిరుగులేని శక్తిగా ఎదగాలనుకుంటాడు. ఏజెంట్ అయిన మన కథానాయకుడు రంగంలోకి దిగి దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ.. ధర్మ పరిరక్షణ కోసం యుద్ధం చేయడంతో కథ సుఖాంతం అవుతుంది. అయితే, కథానాయకుడు/నాయిక చేసే యుద్ధం ఎంత ఉత్కంఠగా ప్రేక్షకుడికి వినోదాన్ని పంచిందన్న దానిపైనే విజయం ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో 'సిటడెల్: హనీ బన్నీ' జస్ట్ పాస్ మార్క్‌లతో గట్టెక్కింది. హనీ (సమంత) నైనిటాల్‌లోని ఓ కెఫేలో పనిచేస్తూ ఉంటుంది. ఆమెకు నాడియా (కశ్వీ మజ్ముందార్) ఐదేళ్ల కూతురు ఉంటుంది. కెఫే కోసం సరకులు తీసుకురావడానికి మార్కెట్‌కు వెళ్లిన హనీని ఓ వ్యక్తి అనుసరిస్తూ ఉంటాడు. అది గమనించి అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలో హనీ పట్టుబడుతుంది. ఎలాగో వారిని తప్పించుకుని తన కుమార్తెను తీసుకుని వేరే ఊరికి వెళ్తుంది. హనీ ఉన్న ప్రదేశం తెలుసుకుని కొందరు వ్యక్తులు అక్కడికి కూడా వస్తారు. మరోవైపు చనిపోయిందనుకున్న తన భార్య హనీ బతికే ఉందన్న విషయం విదేశాల్లో ఉన్న బన్నీ (వరుణ్ ధావన్)కి తెలుస్తుంది. దీంతో హనీని వెతుక్కుంటూ ఇండియాకు వస్తాడు. ఇంతకీ హనీ వెంట పడుతున్న ఆ వ్యక్తులు ఎవరు? ఎంతటి వారితోనైనా పోరాడే సామర్థ్యం హనీకి ఎలా వచ్చింది? ఆమె గతం ఏంటి? తన భార్యను వెతుక్కుంటూ వచ్చిన బన్నీకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు హనీని, తన బిడ్డ నాడియాను బన్నీ కలిశాడా? ప్రైవేటు సీక్రెట్ ఏజెన్సీ నాయకుడు గురు (కేకే మేనన్) ఒకవైపు, 'సిటడెల్' బృందం మరోవైపు వెతుకుతున్న అర్మార్డ్ అనే వస్తువు ఏంటి? చివరకు అది ఎవరి చేతికి చిక్కింది? అన్నది తెలియాలంటే సిరీస్ చూడాల్సిందే!

'సిటడెల్: హనీ బన్నీ'.. కథపరంగా కొత్తదనం లేకపోయినా, దాన్ని తెరపైకి తీసుకురావడంలో రాజ్ అండ్ డీకే టీమ్ బాగానే కష్టపడింది. ప్రతి ఎపిసోడ్‌ను రెండు భాగాలుగా విభజించారు. ఒకటి 1992లో మరొకటి 2000 సంవత్సరంలో జరుగుతున్నట్లు చూపిస్తూ నాన్‌లీనియర్ స్క్రీన్‌ప్లేతో కథను నడిపించారు. ప్రస్తుతం జరిగే కథ, అందులోని పాత్రలకు ఉన్న ఫ్లాష్ బ్యాక్ ఏంటనేది ఒకదానితో ఒకటి కనెక్ట్ చేసినా, ఎక్కడా గందరగోళం లేకుండా ప్రతి సన్నివేశాన్ని తీర్చిదిద్దారు. మొదటి రెండు ఎపిసోడ్‌లలో సిరీస్‌లోని కీలక పాత్రలు, వారి నేపథ్యాలు, కథా ప్రపంచాన్ని పరిచయం చేయడానికే సరిపోయింది. ఇందుకు ఎక్కువ సమయం తీసుకున్నారని అనిపించింది. ఆయా సన్నివేశాలన్నీ సుదీర్ఘంగా సాగుతాయి. కేవలం పాత్రల పరిచయమే కాదు, 8090ల కాలంలో సమాజంలో మహిళల పరిస్థితి ఏంటనేది హనీ పాత్ర ద్వారా చూపించారు. ఉన్నతమైన రాజ కుటుంబంలో పుట్టిన అమ్మాయి అయినా, సంప్రదాయాలు, కట్టుబాట్ల పేరుతో మహిళలపై ఎలాంటి ఆంక్షలు విధించేవారు, బాల్య వివాహాలు వంటి అంశాలనూ చర్చించారు. అయితే, ఆయా సన్నివేశాల్లో బలమైన ఎమోషన్ లేదు. కాకపోతే, కట్టుబాట్లను తెంచుకుని సాధికారత దిశగా అడుగులు వేసిన యువతిగా హనీ పాత్ర చిత్రీకరణ బాగుంది. మూడో ఎపిసోడ్ నుంచే అసలు కథ మొదలవుతుంది. ప్రపంచాన్ని, దేశాధినేతలను సైతం శాసించే శక్తిగల అర్మార్డ్ వస్తువును దక్కించుకోవడానికి గురు టీమ్ ప్రయత్నాలు చేయడం, వాటిని 'సిటడెల్' బృందం అడ్డుకోవడం థ్రిల్లింగ్‌గా లేకపోయినా ఆసక్తిగా సాగుతాయి. ఈ క్రమంలో సాధారణ యువతిగా ముంబయి వచ్చిన హనీ ఏజెంట్‌గా మారడానికి దారితీసిన పరిస్థితులు, అందుకోసం ఆమె తీసుకునే శిక్షణ ఆద్యంతం అలరిస్తుంది.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657